క్లుప్తంగా

దీర్ఘకాలిక రుణాలు వెంటనే చెల్లించాలి

ధన్వాడ: దీర్ఘకాలిక రుణాలను వెంటనే చెల్లించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కార్యవర్గసభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు 2022- 23 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ రిపోర్టును సభ్యులకు వివరించారు. స్వల్పకాలిక రుణాలు మొత్తం 316 మంది తీసుకోగా రూ.1,71,74,255 బాకీ ఉన్నాయన్నారు. అలాగే దీర్ఘకాలిక రుణాలు 66 మంది తీసుకోగా రూ.50,65,987 రావాల్సి ఉందని, బిజినెస్ లోన్స్ 44 మంది తీసుకోగా రూ.44,53,409 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమావేశంలో సీఈఓ వెంకట్రాములు, సభ్యులు జగన్నాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, భాగ్యమ్మ, రూప్లానాయక్, వెంకట్‌రావు, రాజు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీర్తి పురస్కారానికి ఎంపికైన బాలస్వామి

మరికల్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తరఫున ప్రతి ఏటా వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన వారికి అందజేసే కీర్తి పురస్కారానికి మరికల్‌కు చెందిన డాక్టర్. బాలస్వామి ఎంపికైయ్యారు. ఈయన పద్యరచన విభాగం కింద కీర్తి పురస్కారం రావడంతో ఉపాధ్యాయ సంఘాల వారు అభినందించారు. ఈ పురస్కారాన్ని ఈ నెల 20, 21న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ కళా మందిరంలో అందజేస్తున్నట్లు అవార్డు గ్రహీత తెలిపారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నారాయణపేట రూరల్: మండలంలోని లక్ష్మిపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో అల్పాహారం పంపిణీని ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి భానుప్రకాష్ హాజరై పిల్లలకు మొదటిరోజు టిఫిన్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాల హెచ్‌ఎం యాద్గీర్ జనార్దన్‌రెడ్డి చొరువ తీసుకుని పాఠశాలలో అల్పాహారం అందించడానికి ముందుకు రావడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో టీచర్లు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండె పోటుతో మాజీ సర్పంచ్ మృతి

ఊట్కూరు: మండలంలోని ముగ్దుంపూర్‌లో మాజీ సర్పంచ్ సుభాష్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో పొలం దగ్గర మృతిచెందాడు. తెల్లవారుజామున పొలానికి వెళ్లి పొలం పనులు చేస్తుండగా లోబీపీ రావడంతో అక్కడికక్కడే గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు హుటాహుటిన చికిత్సకోసం నారాయణపేట ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవిండ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు మృతుడి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

బూత్ కమిటీ సభ్యులకు శిక్షణ

ధన్వాడ: మండల కేంద్రంలోని పంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం బూత్‌స్థాయి కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 39 బూత్‌లు ఉన్నాయన్నాని, కార్యకర్తలు ప్రతి బూత్‌లో బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. వెంకట్రామ్‌రెడ్డి, నారాయణ, నర్సింహులు నాయుడు, వెంకట్రాములు, నరేందర్, నవీన్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ



నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం శ్రీనిధి మ్యూచువలి ఏయిడేడ్ కో-ఆపరేటివ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి జీపీఏతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం పరీక్షప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ తదితర వస్తువులు అందించారు. సంస్థ అధ్యక్షుడు వెంకట్రాములు, సలహాదారులు కృష్ణవేణి, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని శుక్రవారం ఆయా గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు గుడిగండ్ల గ్రామానికి చెందిన కీ.శే శరణమ్మ, రాంలింగం జ్ఞాపకార్థనికి వారి కుమారుడు వై.చంద్రకాంత్ తన సొంతడబ్బులతో ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పురోషత్తం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని శుక్రవారం వాడ్వట్ జెడ్పీ ఉన్నతపాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు శ్రీనిధి మ్యూచువలి ఏయిడేడ్ కో-ఆపరేటివ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ సీఈఓ ఆంజనేయులు పరీక్ష సామగ్రి అందజేశారు. రాములు, మనివర్ధన్, పావనికుమారి, హెచ్‌ఎం ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

‘అప్పంపల్లి’ తలరాత మారలే..



అప్పంపల్లి గ్రామం

- రెవెన్యూ గ్రామంగా గుర్తింపు లేక రైతుల ఇబ్బందులు
- ఆరు గ్రామాల శివారులో రైతుల భూములు
- రెవెన్యూ ఆదాయానికి సైతం గండి

మరికల్: మండలంలోని అప్పంపల్లిని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని 49 ఏళ్లగా గ్రామస్తులు చేస్తున్న ప్రయత్నాలు, ఆందోళనలు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు పట్టడం లేదు. తరాలు మారుతున్న ఈ గ్రామం తలరాత మాత్రం మారడం లేదు. ఎందరో సర్పంచులు, అధికారులు మారుతున్నా.. రెవెన్యూ గ్రామం హోదా మాత్రం దక్కడం లేదు. మొదటి సర్పంచ్ నుంచి ప్రస్తుత సర్పంచ్ వరకు రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని తహసీల్దార్ నుంచి సీఎం వరకు ఎన్నో వినతిపత్రాలను ఇచ్చినా.. అప్పంపల్లి మాత్రం రెవెన్యూ గ్రామంగా మారడం కలగా మారింది.

మరికల్ శివారులో..

1975లో మండల శివారులోని 30 ఎకరాల్లో అప్పంపల్లి పంచాయతీగా అవతరించింది. గ్రామంలో 346 కుటుంబాలు ఉండగా, 2545 మంది జనాభా ఉంది. ఇక్కడ రైతులే అధికంగా ఉన్నారు. అప్పంపల్లి రైతుల పేరిట 2511ఎకరాల భూములు ఉన్నాయి. ఉన్న భూములు ఆరు రెవెన్యూ గ్రామాల శివారులో ఉండటంతో గ్రామానికి రెవెన్యూ పరంగా వచ్చే ఆదాయానికి గండి పడుతుంది. రెవెన్యూ సదస్సులు, బ్యాంకు రుణాలు, పంట నష్టపరిహారం, ఏవైనా భూసమస్యలు వస్తే, చివరకు భూములు కొనుగోలు చేయాలన్నా.. విక్రయించాలన్నా రెండేళ్ల క్రితం వరకు ఉన్న సంబంధిత గ్రామాల వీఆర్‌ఓలను సంప్రదించాల్సిన దౌర్భాగ్యం ఉండేది. ప్రస్తుతం ఆర్‌ఐలను సంప్రదిస్తున్నారు. సొంతశివారు కోసం దశాబ్దాల నుంచి అలుపెరగని పోరాటాలు చేస్తున్న గ్రామస్తుల కల నేరవేరడం లేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా మార్చేందుకు ఆ గ్రామం ప్రజాప్రతినిధులు చొరవ చూపాల్సింది ఎంతైన ఉంది.

రెవెన్యూ శివారులో అప్పంపల్లి భూములు

మరికల్	1020 ఎకరాలు
పస్పుల	715 "
మందిపల్లి	413 "
మాధ్వార్	212 "
ధన్వాడ	101 "
రాంకిష్టయ్యపల్లి	50 "
మొత్తం	2,511 ఎకరాలు

ఇప్పటి వరకు పని చేసిన సర్పంచ్‌లు

1. అనంత్‌రెడ్డి 2. అనంత్‌రెడ్డి
3. ఈడ్గి లక్ష్మమ్మ 4. సజ్జనోళ్ల వెంకట్‌రెడ్డి
5. విజయలక్ష్మి 6. కృష్ణారెడ్డి 7. తిరుపతిరెడ్డి

గ్రామం ముఖ చిత్రం

1975లో అప్పంపల్లి పంచాయతీగా గుర్తింపు, మొత్తం 346కుటుంబాలకు గాను, 2545మంది జనాభా ఉన్నారు. 315 మంది రైతులకు గాను 2511 ఎకరాల భూములు ఉండగా, వీటిలో 150 ఎకరాల ప్రభుత్వ అసైండ్ భూమి ఉంది. మూడు చెరువులు, 5కుంటలు, 8 చెక్‌డ్యాంలు గ్రామం పరిధిలో ఉన్నాయి. 95శాతం అక్షరాస్యత సాధించిన గ్రామంగా రికార్డు ఉంది. వివిధ శాఖలో పదిమంది ప్రభుత్వ ఉద్యోగులు పని చేస్తున్నారు.

రెవెన్యూ గ్రామంగా గుర్తించాలి



మరికల్ రెవెన్యూ శివారులో తనకు 11ఎకరాల భూమి ఉంది. తమ గ్రామం ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా నోచుకోకపోవడంతో రెవెన్యూ పరంగా చాలా ఇబ్బందులు పడుతున్నాం. బ్యాంకు రుణాలు పొందాలన్న, భూములు క్రయ, విక్రయాలు చేయాలన్న మండలంలో ఆర్‌ఐని సంప్రదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని కోరుతున్నాం.

– నర్సిరెడ్డి, రైతు, అప్పంపల్లి

రెవెన్యూ ఆదాయం కోల్పోతున్నాం..



కొత్త ప్రభుత్వమైన అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా గుర్తించేందుకు చర్యలు చేపట్టాలి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తాం. 49ఏళ్ల నుంచి రెవెన్యూ గ్రామంగా గుర్తించకపోవడంతో రెవెన్యూ పరంగా వచ్చే ఆదాయం తమ గ్రామం కోల్పోతుంది. అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలి.

– కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్, అప్పంపల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

అప్పంపల్లిని రెవెన్యూ గ్రామంగా మార్చాలనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం కొత్త రెవెన్యూ గ్రామాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేస్తే తప్పకుండా అప్పంపల్లి పేరును నమోదుచేస్తాం.

– సునీత, తహసీల్దార్ మరికల్

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

నారాయణపేట రూరల్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమైందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శుక్రవారం మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్‌లో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోషల్ టీచర్ మాధవి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఓటు విలువ తెలిసి ఉండాలని, ఇంటి వద్ద తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారిగా తెలియచెప్పాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు విజయ్‌కుమార్, భానుప్రకాష్, నిర్మల, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాజాపూర్‌లో మానవహారం ఏర్పాటు చేసిన విద్యార్థులు

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మద్దూరు: వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని మండల వైద్యాధికారిణి శ్రీలత తెలిపారు. శుక్రవారం మండలంలోని పెదిరిపాడ్ ఉన్నతపాఠశాలలో వైద్యసిబ్బంది విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈమేరకు.. 12నుంచి 14ఏళ్ల విద్యార్థినులకు శరీరంలో వచ్చే మార్పులు, నెలసరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాలకిష్టప్ప, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్‌రాజ్, ఏఎస్‌ఎం లక్ష్మిరాజ్యం, ఉపాధ్యాయులు విజయ, సవిత, మురళీధర్, లక్ష్మిబాయి, బాల్‌రాజ్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీలత

ఆలయంలో ప్రత్యేకపూజలు

మక్తల్: పట్టణంలోని శుక్రవారం జములమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దాతలు సరళదేవిమనాసాని వెంకటేష్ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి లభిషేకం, కుంకుమాభిషేకం,పంచామృతాభిషేకం, అలంకరణచేసి పూజలు చేశారు. కిరణ్, జగదీష్, దశరథ్, భాస్కర్, ప్రత్యూష, మీరాబాయి, సుజాత, శ్రీదేవి పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా స్వయం పాలన దినోత్సవం



మక్తల్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మక్తల్: మండలంలోని మాద్వార్‌లో ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం చక్కగా బోధించిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిరెడ్డి, ఎంపీటీసీ గాళ్ల ఇందిర, ఉపాధ్యాయులు బాబు, రామాంజనేయులు, రాములు, పాఠశాల చైర్మన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారితోటి వారికి విద్యాబోధన చేశారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం గోపాల్, శ్వేత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని అడవిసత్యారంలో ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ ఖాసిం బహుమతుల అందజేశారు. హెచ్‌ఎం గోవర్ధన్, ఉపాధ్యాయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని జ్ఞాన సంఘమ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల చైర్మన్ శివరాజ్ పాటీల్, హెచ్‌ఎం బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని మల్‌రెడ్డిపల్లి గ్రామ పాథమికొన్నత పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం సమక్షంలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటివారికి పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ వారికి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



ఊట్కూర్‌లో..

నేడు రాఘవేంద్రస్వామి జయంతి ఉత్సవాలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని పరిమళాపురం శ్రీ రాఘవేంద్రస్వామి ఆలయంలో శనివారం జయంతిని నిర్వహిస్తున్నట్లు అర్చకులు నర్సింహాచారి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హరిదాసుల సంకీర్తనలు భజన, పల్లకిసేవా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్‌చౌరస్తాలో స్వామివారి భక్తబృందం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మద్దూరు: తెలంగాణ ప్రభుత్వం వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుచేయడంపై సీఎం రేవంత్ చిత్రపటానికి కొత్తపల్లి మండల వీరశైవ లింగాయత్‌లు కొత్తపల్లిలోని శివలింగేశ్వరీ ఆలయ ఆవరణలో శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్‌లు నాగభూషణం, విరన్న, రాజు, గంగాధర్, బస్వరాజ్, వినోద్, బాలశివుడు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలి

మద్దూరు: గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి అనిత ఎంపీడీఓ జయరాములుకు ఆదేశించారు. శుక్రవారం మద్దూరు, సాపప్‌చెరువు తాండా పంచాయతీలలో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షకాలం వరకు నర్సరీలో మొక్కలను జాగ్రత్తగా పెంచాలన్నారు. అనంతరం మండలంలోని పంచాయతీ కార్యాలయం వద్ద బోరుమోటారును పరిశీలించారు. నీటి వృథాను అరికట్టాలని పంచాయతీ కార్యదర్శి శంకర్‌కు ఆదేశించారు.

విద్యపై అవగాహన ఉండాలి

మక్తల్: గ్రామాల్లో కిషోరబాలికలకు విద్యపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా డీడబ్ల్యూఓ నర్సింహారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని జక్లేర్‌లో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.. జిల్లాలో ఉన్న కిషోర బాలికలకు ప్రభుత్వం జీవనోపాధికోసం శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసిందన్నారు. గ్రామాల్లో ఆడపిల్లలు మధ్యలోనే చదువు మానేయొద్దని, గ్రామాల్లో ఎక్కడైన బాల్యవివాహాలు చేస్తే 1098కు నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సరోజినీ, సూపర్‌వైజర్లు రాజేశ్వరి, రామేశ్వరి, మల్లేశ్వరి,శ్రీధర్, జిల్లా కో- ఆర్డినేటర్ నర్సింహులు, నర్సింహ, నిర్వహకురాలు రేణుక, జ్యోతి, నవిత, ఆలీ పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

ఊట్కూరు: మండలంలోని శ్రీరామ్‌నగర్ ప్రాథమిక మైదానంలో నెహ్రూ యువత కేంద్రంలో ఆధ్వర్యంలో నారీశక్తి పరుగుపందెం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పరుగుపందెం పోటీలో పాల్గొన్నారు. మొదటి బహుమతి సామనూర్ గ్రామానికి చెందిన మాధవి, రెండో బహుమతి పగిడిమారికి రేణుక, మూడో బహుమతి ఊట్కూరుకు చెందిన సునిత నాల్గో బహుమతి గెలుపొందారు. గీత, అంజలి, కో ఆర్డినేటర్ అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను రక్షించడమే షీ టీం లక్ష్యం

కోస్గి: మహిళలను వేదింపుల నుంచి రక్షించడమే షీ టీం లక్ష్యమని షీ టీం ఏఎస్సై శ్రీదేవి సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలికలు, మహిళల రక్షణకోసం చేపడుతున్న షీటీం, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఏఎస్సై మాట్లాడుతూ.. బాలికలు, మహిళల సంరక్షణకోసం ప్రత్యేకంగా నియమించబడ్డ షీటీంలు ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆర్టీసీ బస్టాండ్‌లు, విద్యార్థులు రద్దీగా ఉండే ఆటోస్టాండ్‌లతోపాటు ప్రధాన చౌరస్తాలో గస్తీ నిర్వహిస్తారన్నారు. సివిల్ డ్రస్‌లో ఉండే షీటీం సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, వేదింపుల్ని భరించకుండా పోలీసులకు 100కుగాని, 8712670398 నంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో భరోసా కేంద్ర సభ్యులు ప్రమీల, దేవి, పాఠశాల హెచ్‌ఎం, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షీటీం ఏఎస్సై శ్రీదేవి

కలెక్టర్‌ను కలిసిన భూ బాధితులు

నారాయణపేట: జిల్లాలోని పెద్ద చింతకుంట నుంచి వాసునగర్ వరకు మక్తల్, మాగనూర్, మరికల్ తదితర 19 గ్రామాల గుండా నిర్మాణం చేపడుతామంటున్న భారత్‌మాల జాతీయ రోడ్డు భూ బాధితులకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ ప్రభుత్వం బాధితరైతులను ఆదుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బాధితులు రామలింగం, ప్రసాద్, వెంకటయ్య, శ్రీను, నరహరి, కృష్ణయ్య, రాజశేఖర్‌గౌడ్, చంద్రశేఖర్, శాంతిరెడ్డి, తిర్లాపూర్, ఆశప్ప, అంజప్ప పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిప్రతం అందిస్తున్న రైతులు

పరీక్షలకు ఆత్మస్థైర్యంతో సిద్ధం కావాలి

కోస్గి: రానున్న వార్షిక పరీక్షలకు గానూ ఆత్మస్థైర్యంతో సిద్ధం కావాలని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కృష్ణగౌడ్ పదోతరగతి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పరీక్షలు రాసే సమయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదని, పదో తరగతి పాఠ్యాంశాల నుంచి మాత్రమే ప్రశ్నలు వస్తాయని గమనించాలన్నారు. పరీక్షలు మంచిగారాసి పాఠశాలకు, ఉపాధ్యాయులు తమ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

పోషణ్ పక్వాడ్‌పై అవగాహన



దాసర్‌దొడ్డిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మల్లేశ్వరి



మరికల్‌లో అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ అధికారిణి సరోజిని

మక్తల్: మండలంలోని మాద్వార్, దాసర్‌దొడ్డి గ్రామాల్లో శుక్రవారం పోషణ్ పక్వాడ్‌లో భాగంగా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణులకు పోషకాహారం తయారి విధానంపై అవగాహన కలిగించడంతోపాటు వాటితో కలిగే ప్రయోజనాలను తెలిపారు. అంగన్‌వాడీ వచ్చే సరుకులను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రకమంలో అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, ఇందిర, సువర్ణ, జయమ్మ, ఆయాలు శేషమ్మ, యశోదమ్మ పాల్గొన్నారు.

నర్వ: పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ అన్నారు. శుక్రవారం పోషణమాసం పక్షోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మేరకు పోషకాహారంపై గర్భిణి, బాలింతలకు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం పోషకాహార నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: అంగన్‌వాడీల ద్వారా గర్భిణులకు అందజేస్తున్న పోషకాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిణి సరోజిని అన్నారు. శుక్రవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. పోషకాహారం, పరిశుభ్రత, న్యూట్రిషన్ నుంచి కలిగే లాభాలు, రక్తహీనత తదితర అంశాలపై గర్భిణులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహేశ్వరి, పోషణ్ అభియన్ రాజేషకుమార్‌గౌడ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని కొల్పూర్, మందిపల్లి గ్రామాల్లోని ఆయా అంగన్‌వాడీలలో పోషణ్ పక్వాడ్‌కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులు, తల్లిదండ్రులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ వనజ మాట్లాడుతూ.. గర్భిణులు మంచి పౌష్టికాహారం కలిగిన పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, గుడ్లు చేపలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ పదమ్మమ్మ, ఆయాలు, చిన్నారుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నర్వలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



కొల్పూర్‌లో..

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నారాయణపేట: ప్రభుత్వ ఆస్పత్రి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నర్సింహ తెలంగాణ వైద్యవిధాన పరిషత్ జాయింట్ సెక్రటరీ ఎం శ్రీదేవికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా పరిధిలోని ఆయా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐలలో అక్రమాలకు పాల్పడుతున్న వివిధ ఏజెన్సీపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో ఆ యూనియన్ నాయకులు సురేశ్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రాన్ని అందిస్తున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ

టీకాలను వినియోగించుకోవాలి

మాగనూర్: పశువుల కాపరులు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వినియోగించుకోవాలని పశువైద్యురాలు యశోద సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అమ్మపల్లిలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఆమె మాట్లాడుతూ.. కాపరులు తప్పకుండా వారి పశువులకు టీకాలు వేయించాలన్నారు. వెటర్నరీ సిబ్బంది వినయ్‌కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప, పాల్గొన్నారు.